

కంటోన్మెంట్ క్వార్టర్స్‌లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, ఎన్నికల అదనపు ఇన్‌చార్జి గజ్జెల నాగేష్



మడ్‌ఫోర్డ్‌లోని బేరియస్ లైన్‌లో ముస్లింలకు మ్యానిఫెస్టోను అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, ఎన్నికల అదనపు ఇన్‌చార్జి గజ్జెల నాగేష్

# మీ ఆశీర్వాదమే..కొండంత అండ

### కంటోన్మెంట్‌పై గులాబీ జెండా ఎగరాలి

## ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు బ్రహ్మరథం

కంటోన్మెంట్, నవంబర్ 1: 'మీ ఆశీర్వాదమే తనకు కొండంత అండ. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలకు బీఆర్ఎస్ కంటోన్మెంట్ అభ్యర్థి లాస్యనందిత విజ్ఞప్తి చేశారు. ప్రజలందరి దీవెనలతో నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాదయాత్రకు సబ్బండవర్ణాల సంపూర్ణ మద్దతు పలకడం అద్భుతమైన అనుభూతినిస్తోందన్నారు. ఈ మేరకు బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం మూడో వార్డులో లాస్యనందిత పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల అదనపు ఇన్‌చార్జి గజ్జెల నగేశ్, బోర్డు మాజీ సభ్యురాలు అనితా ప్రభాకర్ తో కలిసి ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. మడ్ ఫోర్ట్ అంబేద్కర్ హాట్స్, కంటోన్మెంట్ క్వార్టర్స్, సాయన్న కాలనీ, శ్రీరాంనగర్, అంబేద్కర్ నగర్, గాంధీ నగర్, బేరియస్ లైన్ మీదుగా పాదయాత్ర కొనసాగింది. బీఆర్ఎస్ అభ్యర్థి పాదయాత్రకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. లాస్యనందితపై పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. విజయ తిలకం దిద్ది, భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని దీవెనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు అంటేనే పథకాల ప్రభుత్వమని... ఇన్ని పథకాలు అందించే ప్రభుత్వం దేశంలోనే లేదని లాస్యనందిత తెలిపారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న గులాబీ సర్కారుకు జనం అండదండలు ఉండాలన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తోందన్నారు. సాయన్న బిడ్డగా తనపై ప్రజలు చూపుతున్న ప్రేమ వెలకట్టలేనిదన్నారు. ఎన్ని పార్టీలు ఉన్నా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపే ఉన్నారని స్పష్టం చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, పార్టీ నాయకులు అనిల్, పరశురాం, చిన్న, సూరి, శేఖర్, అశోక్, నవీన్, సాదిక్, ప్రకాశ్, శంకర్, మహేశ్, బాలరాజ్, సునీల్, రాకేశ్, గజ్జెల గోపాల్, త్యాగరాజు, సంధ్య, సబిత, స్వప్న, గాయత్రి, కలవ, పోచమ్మ, రేణుక, ఐలమ్మ, ప్రమీల, అంజిబాయితో పాటు ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మూడో వార్డులో ఇంటింటికీ తిరిగి మహిళలను ఓట్లు అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, ఎన్నికల అదనపు ఇన్‌చార్జి గజ్జెల నాగేష్ తదితరులు



ప్రచారంలో భాగంగా చిన్నారిని ఎత్తుకొని లాలిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత



కంటోన్మెంట్ ప్రాంతంలో ఓ వృద్ధురాలిని ఓటు అడుగుతున్న లాస్యనందిత



మడ్‌ఫోర్డ్‌లో లాస్యనందితకు మద్దతుగా ప్రచారం చేస్తున్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు

**అవ్వా..సాయన్న బిడ్డను ఆశీర్వదించు**



మడ్‌ఫోర్డ్ అంబేద్కర్‌నగర్‌లో ఓ వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, నాగేష్



వీర తిలకం దిద్ది.. మడ్‌ఫోర్డ్‌లో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు తిలకం దిద్దుతున్న మహిళ



మహానుభావుడికి నమస్కరించి ప్రచారం ప్రారంభించిన లాస్యనందిత



మడ్‌ఫోర్డ్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, ఎన్నికల అదనపు ఇన్‌చార్జి గజ్జెల నాగేష్



లాస్యనందితకు మద్దతుగా ప్రచారం చేస్తున్న వృద్ధ మహిళలు



మడ్‌ఫోర్డ్‌లో అంథురాలిని ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత , గజ్జెల నాగేష్

## ఇనుప రేకు పడి వృద్ధురాలు మృతి

మారేడ్‌పల్లి, నవంబర్ 1:పట్టాలు దాటుతుండగా ఓ వృద్ధురాలు చీర తట్టుకొని పక్కనే ఉన్న ఇనుప రేకుపై పడి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కామారెడ్డికి చెందిన సంగమేశ్వరి (58) గృహిణి. భర్త చనిపోవడంతో ఒంటరిగానే ఉంటుంది. దసరా పండుగకు అల్వాల్‌లో బంధువులకు ఇంటికొచ్చింది. తిరిగి సొంతూరుకు వెళ్లేందుకు మంగళవారం తెల్లవారు జామున బంధువుతో కలిసి అల్వాల్ రైల్వే స్టేషన్‌కు వచ్చింది. టిక్కెట్ తీసుకునేందుకు రెండో ప్లాట్ ఫామ్ నుంచి పట్టాలు దాటుతుండగా ప్రమాదవ శాత్తు పడిపోవడంతో తీవ్రంగా గాయపడి వృద్ధురాలు మృతి చెందినది. ఈ విషయాన్ని రైల్వే స్టేషన్ అధికారుల ద్వారా జీఆర్పీ పోలీసులకు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు .